## క్లుప్తంగా

### వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ




పతకాలు పొందిన నరసన్నపేట వెయిట్ లిఫ్టర్లు

నరసన్నపేట: పెద్దపాడు సమీపంలోని గుర జాడ కళాశాలలో ఈ నెల 11వ తేదీన జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నర సన్నపేట వీర హనుమాన్ వ్యాయామశాలకు చెందిన వెయిట్ లిఫ్టర్లు పలు పతకాలను కై వసం చేసుకున్నారు. కె.వినోద్, పి.రాజేష్, కె.రామకృష్ణ, పి.గణేష్‌లు 8 మెడల్స్ పొం దారని వ్యాయామ శాల నిర్వాహకులు అప్ప లరామయ్య సోమవారం తెలిపారు. అనకాప ల్లిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొ నేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు.

### విద్యా సామగ్రి పంపిణీ



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న ఉపహార్ డైరెక్టర్

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామం లోని 234 మంది విద్యార్థులకు సోమవారం ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. సంస్థ నేషనల్ డైరెక్టర్ రజిత్‌కు మార్ పాణి వాటిని అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపహార్ ఏరియా మేనేజర్ బీఎం పాల్, కోఆర్డినేటర్ ఏసుదాసు, సీఎఫ్ లోపింటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీరు రామచంద్ర

పాతపట్నం: నియోజకవర్గ కేంద్రమైన పాతప ట్నం జాతీయ రహదారి పనుల్లో భాగంగా నీల మణిదుర్గ అమ్మవారి ఆలయం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను విజ యవాడకు చెందిన ఎన్‌హెచ్ చీఫ్ ఇంజినీర్ వి.రామచంద్ర, ఎస్ఈ టి.సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. పాతపట్నం రైల్వే ట్రాక్ వద్ద జరుగుతున్న ఫ్లై ఓవర్, రైల్వే అం డర్ పాస్ వే పనులను ప్రాజెక్టు డీపీఎం అమీ ర్‌ను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదా రి, బ్రిడ్జి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈఈ శ్రీనివాసులు (విశాఖప ట్నం), డీఈఈ, జేఈలు పాల్గొన్నారు.

### వ్యాధులు ప్రబలకుండా చర్యలు



సుబ్బపేటలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ గోపిబాల

సరుబుజ్జిలి: అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు డీఎల్‌పీఓ గోపిబాల తెలిపారు. డెంగీ జ్వరాలతో బాధప డుతున్న సుబ్బపేట గ్రామంపై పలు పత్రికల్లో కథనాలు రావడంతో గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ నిర్వహణ విషయంలో బాధ్యతగా ఉండాలన్నారు. ఈఓ పీఆర్డీ ఆనందబాబు ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. బోర్లు, బావులు, వీధుల్లో ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఊర్వశి, ఆరోగ్యశాఖ, గ్రామ సచివా లయం సిబ్బంది పాల్గొన్నారు.

### నేత్ర పరీక్షలు



శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారితో వైద్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు

జలుమూరు: శంకర్ ఫౌండేషన్ సేవలను సద్వి నియోగం చేసుకోవాలని మెడికల్ అధికారి రుచిత అన్నారు. శ్రీముఖలింగంలో జిల్లా అం ధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ సం యుక్తంగా నిర్వహించి ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 50 మందికి పరీక్షలు నిర్వ హించారు. 15 మందికి ఆపరేషన్‌లకు ఎంపిక చేసి వారికి విశాఖపట్నం తరలించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిస్ట్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వినీకుమార్, సిబ్బంది దీపిక తదితరులు పాల్గొన్నారు.

### ● అధ్వానం



సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస నుంచి వైకుంఠపురం వరకు గల ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా మారింది. సరుబుజ్జిలి మండలం నుంచి బూర్జ మండలానికి ఈ రహదారిలో అతితక్కువ సమయంలో చేరుకోవచ్చు. అందరూ ఇదే రహదారిని ఆశ్రయి స్తున్నారు. అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు.

- సరుబుజ్జిలి

### ● నాణ్యతాలోపం



సారవకోట మండలంలోని నౌతళ నుంచి హిరమండల వెళ్లే రహదారిని అవలింగి వరకు 3.3 కిలో మీటర్ల విస్తీర్ణం మేర నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.కోటి కేటాయించింది. పనులు చేపట్టి నాలుగు నెలలు కూడా పూర్తికాక ముందే రోడ్డు పాడైంది. దీనిపై సంబం ధిత పాతపట్నం సెక్షన్ ఆర్అండ్‌బీ ఏఈ గోపాలరావును వివరణ కోరగా.. పాడైపోయిన ప్రదేశాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

- సారవకోట

### ● వరినాట్లు



సరుబుజ్జిలి మండలంలో ఈ ఏడాది అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదైంది. వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు. మండలంలో 12,200 ఎకరాలకు 8,200 ఎకరాల్లో వెద పద్ధతిలో వరి పంట సాగు చేశారు. 4 వేల ఎకరాల్లో దమ్ములు చేప ట్టారు. 80 శాతం వరి నాట్లు పూర్తయ్యాయి.

- సరుబుజ్జిలి

## ఒడిశాలో వినియోగం..
# ఆంధ్రాకు శాపం



ఒడిశా కాలువ నుంచి వస్తున్న వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు

- మురుగునీటి కాలువతో ఇక్కట్లు
- వ్యర్థాలతో నిండుతున్న పంట పొలాలు



వ్యర్థాలు, మురుగునీటితో నిండిన పంట పొలాలు

పాతపట్నం: ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి పట్టణ ప్రజలు వినియోగించే ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ సంచులు, గాజు సీసాలు, మురుగునీరంతా ఆంధ్ర ప్రాంతం పాతపట్నం పరిధి కాపు గోపాలపురం, హరిజన గోపాలపురం గ్రామాలకు చేరుతుంది. పాతపట్నం–పర్లాకిమిడి పట్టణాలు ఇరుగుపొరుగు ఉన్నాయి. పర్లాకిమిడి పట్టణంలో ఆనాటి రాజులు హయాంలో భారీ ఎత్తున మురుగునీటి కాలువలను నిర్మించారు. ఈ కాలువల్లో చేరిన వ్యర్థాలు, మురు గునీరు అంతా పాతపట్నం వైపునకు మళ్లిస్తున్నారు. పర్లాకిమిడి శివారున మురుగునీటి కుంటలు ఉం డడంతో వాటిలోనికి మురుగును మళ్లించారు. పర్లా కిమిడి అభివృద్ధి చెందడంతో కుంటల హద్దులు చెరి గాయి. కాలువ మార్గం ద్వారా హరిజన గోపాలపు రం, కాపు గోపాలపురం గ్రామాల మీదుగా మహేం ద్రతనయ నదిలో కలుస్తుంది.

**పాడవుతున్న పంటలు..**

పాతపట్నం, కాపు గోపాలపురం, హరిజన గోపా లపురం గ్రామాలకు చెందిన సుమారు 40 ఎకరాల పంట పొలాలు మురగునీటితో నిండుతున్నాయి. కాలుపెడితే బయటపడలేనంత దుస్థితికి చేరుకుం ది. ఇటువంటి పరిస్థితిలో కొన్నేళ్లుగా ఈ పంట పొలా లను రైతులు వినియోగంచలేకపోతున్నారు. ఈ ప్రాంతంలో భూములకు ఎకరాకు రూ.6 లక్షలకు పైగా విలువ ఉంది. ఇటువంటి భూములు నిరు పయోగం కావడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పర్లా కిమిడి మురుగునీరు పాతపట్నంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### పంట భూములు నిరుపయోగం



లక్షల రూపాయల విలువైన భూముల్లో మురుగు నీరు, చెత్తాచెదారం చేరింది. కాలువలు సరిగా లేపోవడం వల్లే పంట పొలాల్లోకి మురుగునీరు చేరుతుంది. కాలుపెడితే గాజు పెంకులు గుచ్చుతాయి. గత నాలుగేళ్లుగా సాగు చేపట్టడం మానుకున్నాం.

– అమిటి బాబూరావు, రైతు, హరిజనగోపాలపురం

### చర్యలు తీసుకుంటాం



ఒడిశా మురుగునీరు ఆంధ్రాలోకి రాకుండా నిలుపుదల చేయడానికి చర్యలు తీసుకుంటాం. ఆంధ్రలో కాలువను తవ్వకుండా చూస్తాం. ఇదే విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. పంచాయతీ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం.

– ఎస్.కిరణ్ కుమార్, తహసీల్దార్, పాతపట్నం

## వైవీ సుబ్బారెడ్డి, బొత్సను కలిసిన రెడ్డి శాంతి



బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

ఎల్.ఎన్.పేట: రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని విశాఖపట్నంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం మర్యాదపూర్వకం గా కలిశారు. ప్రభుత్వ వైఫల్యాలు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేని పాలకుల తీరును ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుబ్బారెడ్డి సూచించారని ఆమె తెలిపారు. చంద్రబాబు చేతిలో ప్రజలు మరోసారి మోసపోయారన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సను..**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మె ల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బొ త్సను పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్‌సీపీ నాయకులు విశాఖపట్నంలో మర్యాదపూరకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



వైవీ సుబ్బారెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## నీటి పన్ను విధించాలి



మాట్లాడుతున్న ఈఓ చిన్నారావు

నరసన్నపేట: మేజరు పంచాయతీ పరిధిలో జల్ జీవన్ మిషన్ నిధులతో వేస్తున్న ఇంటింటి కుళాయి లకు పన్ను విధించాలని పంచాయతీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ బోర్డు సమావేశం సోమవారం సర్పంచ్ బూర్లి శం కర్ అధ్యక్షతన నిర్వహించారు. సభ్యులు గుప్త, కృష్ణ ప్రసాద్, ఆర్.శ్రీధర్, బీఎల్ శర్మ తదితరులు మాట్లా డుతూ జల్ జీవన్ పథకంలో భాగంగా వేస్తున్న కుళాయిలకు పన్ను విధించి నీటి సరఫరా మరింత మెరుగ్గా చేయాలని కోరారు.

ఇప్పటికే కొంత మంది వినియోగదారులకు పన్ను విధించడం జరిగిందని ఈఓ చిన్నారావు తెలిపారు. నీటి సరఫరాకు అధిక ఖర్చులు అవుతు న్నందున పన్ను విధిస్తున్నట్లు తెలిపారు. పారిశు ద్ధ్యం మెరుగుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. పల్లిపేట కూడలి వద్ద నిర్వహి స్తున్న బార్‌కు పంచాయతీ అనుమతి ఇచ్చిందా? అని కొందరు సభ్యులు ప్రశ్నించగా కొద్దిసమయం వాగ్వాదం జరిగింది. మరికొన్ని బిల్లులపై చర్చించి నట్లు ఈఓ తెలిపారు. పంచాయతీ ఉప సర్పంచ్ కృ ష్ణబాబు, సభ్యులు నీలం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

### మైనర్లకు వాహనాలిస్తే చర్యలు



సీఐ దివాకర్

పొందూరు: మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబ డితే వారి తల్లిదండ్రులు శిక్షను ఎదుర్కొవాల్సి ఉంటుందని ఆమదాల వలస సీఐ దివాకర్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎక్కు వగా రోడ్డు ప్రమాదాలు మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ వల్లే జరుగుతున్నాయన్నారు. ఫోన్లో ఆన్‌లైన్ మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. ఉద్యోగాలు వేయిస్తామని డబ్బులు అడిగితే వారికి నగదును ఇచ్చి మోసపోవద్దన్నారు. బంగారు దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలన్నారు. తనిఖీల సమయంలో సీసీ కెమె రాలు లేకపోతే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### దరఖాస్తుల ఆహ్వానం

పాతపట్నం: స్థానిక డాక్టర్ అంబేడ్కర్ గురు కులం పాఠశాలలో 2024–25 విద్యా సంవత్స రానికి 5 నుంచి 7వ తరగతి వరకు, ఇంటర్మీడి యెట్‌లో మిగుల సీట్లకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని ప్రిన్సిపాల్ వి.అర్చన సోమవారం తెలిపారు. ఎస్సీ కేటగిరిలో 5వ తరగతిలో 23 సీట్లు, 6వ తరగతిలో 16, 7వ తరగతిలో ఒకటి, 9వ తరగతిలో రెండు సీట్లు ఖాళీలు ఉన్నా యని, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్సీ కేటగిరిలో 7 సీట్లు, బైపీ సీలో ఒక సీటు ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి పదో తరగతి మార్కులతోపాటు గురుకులంలో ప్రవేశ పరీ క్షలో వచ్చిన మార్కులకు ప్రాధాన్యం ఉంటుం దన్నారు. ఈ నెల 14వ తేదీ ఉదయం పది గంట లకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8096613777 ఫోన్‌లో పాఠశాల పని వేళల్లో సంప్రదించాలన్నారు.

### నలుగురు జూదరుల అరెస్టు

కొత్తూరు: మండలంలో బలద గ్రామంలో ఆది వారం అర్ధ రాత్రి దాటిన తర్వాత జూదం అడు తుండగా నలుగురుని పట్టుకున్నట్లు ఎస్ఐ ఆహమ్మద్ సోమవారం తెలిపారు. వీరంతా బలద గ్రామానికి చెందిన వారన్నారు.

వారి వద్ద నుంచి రూ.3,850, ద్విచక్ర వాహనం, మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నా మన్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

## చెత్త కుప్ప తొలగింపు



చెత్తను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సారవకోట: మండల కేంద్రంలోని కొత్తపేట వీధిలో చెత్తకుప్పను అధికారులు, ప్రజాప్రతిని ధులు దగ్గరుండి పారిశుద్ధ్య కార్మికులతో సోమవారం తొలగించారు.

సాక్షిలో ఆదివారం జనావాసాల మధ్య చెత్త కుప్ప అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై ఈఓపీఆర్డీ రేణుక స్పందించారు. సర్పంచ్ శంకర రావు, పంచాయతీ కార్యదర్శి సింహాచలంకు తగిన సూచనలు చేశారు. అలాగే కిన్నెరవాడ గ్రామంలో పట్ట పగలే విద్యుత్ వెలుగులు అనే శీర్షికన వార్త సోమవారం ప్రచురితం కాగా నిత్యం వీధి దీపాలు వెలగడానికి కారణమైన విద్యుత్ వైర్లను సరి చేశారు.

సాక్షి ఎఫెక్ట్

## విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు..

బూర్జ: మండలంలోని అన్నంపేట పంచాయతీ తిమడాం గ్రామం వద్ద రహ దారికి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది అన్న వార్త సోమవారం సాక్షిలో ప్రచురితమైంది. దీనిపై ఆ శాఖ అధికారులు, సిబ్బంది స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు. రహదారి పైకి వాలి ఉన్న విద్యుత్ స్తంభాన్ని సరిచేయడంతో గ్రామస్తులు, ప్రయాణికులు ఊపిరిపీల్చుకు న్నారు.



విద్యుత్ స్తంభాన్ని సరిచేస్తున్న సిబ్బంది

## జీఓ 117ను రద్దు చేయాలి



నరసన్నపేట: ఎమ్మార్సీ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

పొందూరు/నరసన్నపేట/ఆమదాలవలస: తమ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎంఈఓ పీవీ రామరాజుకు సోమవారం వినతిపత్రాన్ని అందజే శారు. జీఓ 117ను రద్దు చేయాలని, వర్క్ అడ్జస్ట్ మెంట్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతలు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయ నేతలు మొగదాల రమ ణరావు, బి.భాస్కరరావు, ఎస్.ఉపేంద్రబాబు, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. నర సన్నపేట ఎమ్మార్సీ వద్ద సోమవారం సాయంత్రం ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా చేప ట్టారు. ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఉపా ధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఫ్యాప్టో నాయకులు బి.కేశవరావు, దివాకర్, కె.లక్ష్మణరావు, సుధీర్ పాల్గొన్నారు. ఆమదాలవలస పట్టణంలోని ఎమ్మా ర్సీ ఎదుట ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఎం ఈఓ జి.రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్, డీటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్టీయూ, టీఎన్‌యూఎస్ జిల్లా, మండల శాఖ బాధ్యులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పి.కృష్ణా రావు, బి.మహేష్, టి.వి.టి.భాస్కరరావు, పి.ర మణ, పి.చంద్రశేఖర్, జి.చిన్నబాబు, సి.హెచ్.సం తోష్ కుమార్, పి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు



ఆమదాలవలస: ఎంఈఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం



పాతపట్నం: గ్రంథాలయ సంస్థ పాలకులకు సన్మానిస్తున్న రామరాజు, తదితరులు

పాతపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయంలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం, గ్రంథాలయోద్యమ ప్రముఖుడు ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ తులుగు తిరుపతిరావు, చిన్నపిల్లల వైద్యుడు జి.వే ణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పాల కులకు సన్మానించారు. యోగలో గెలిపొందిన వారికి షీల్డ్‌లు అందజేశారు. పారశెల్లి రామరాజు, సైలాడ సతీష్, ఎస్.మధుబాబు, ఎం.బాబూరావు, బందన శ్రీనివాస్, పాఠకులు పాల్గొన్నారు.

హిరమండలం: స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రం థాలయ పీతామహుడు రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాతపట్నం గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, రామ రాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యోగులకు సన్మానించారు. గ్రంథాల యాధికారిని కె.ఎర్రమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

### కేజీబీవీ సందర్శన



ఆమదాలవలస: మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మణి

ఆమదాలవలస/బూర్జ: ఆమదాలవలస పట్టణ శివారులో తాళ్లవలస వద్ద గల కేజీబీవీ, బూర్జ మండలంలోని కొల్లివలస కేజీబీవీలను సోమవారం సాయం త్రం ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మణి సందర్శించారు. అక్కడి సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. తరగతి గదులు, లైబ్రరీ, వంటశాలను పరిశీలించారు. భోజనంపై ఆరా తీశారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్ఓలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

**చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం**

నరసన్నపేట: డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళా శాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. వైస్‌ప్రిన్సిపాల్ శాంతి హేమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వక్తలు వివరించారు. చెడు వ్యసనాలతో జీవితాలు నాశనమవుతాయన్నారు.

**ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు**

పొందూరు: మండలంలోని తాడివలస పంచాయతీ లచ్చయ్యపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జి.రామారావుపై జిల్లా విద్యాశాఖాధికారులకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలువురు గ్రామస్తులు, నాయకులు ఫిర్యాదు చేశారు. విజయనగరంలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని లచ్చయ్యపేట పాఠశాలలో చదువుతు న్నట్లు పేరును కొనసాగిస్తూ హాజరువేస్తున్నార న్నారు. ఎండీఎం నిధులు దుర్వినియోగం అవుతు న్నాయని వీటిపై విచారణ జరపాలని కోరారు.

**తాగునీటి బోరు ఏర్పాటు**

బూర్జ: మండలంలోని ఓ.వి పేటలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తాగు నీటి బోరును సోమవారం ఏర్పాటు చేశారు. రూ.1.50 లక్షలతో నిర్మాణం చేప ట్టారు. వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు.

**టీడీపీ నాయకుల అక్రమాలపై ఫిర్యాదు**

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీలో నివాస ముంటున్న టీడీపీ నాయకులు రౌతు అనంతరావు, గాడిల్ల వెంకటరమణ వంశధార నిర్వాసితుల ఇళ్ల పట్టాల మంజూరులో అక్రమాలకు పాల్పడినట్లు అదే కాలనీకి చెందిన వార్డు మెంబర్ సవలాపురపు బాలరాజు సోమవారం టెక్కలి ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. అనంతరావుకు హిరమండలం మండలం సుభలయి ఆర్ఆర్ కాలనీలో ప్లాట్ నంబర్ 569తో ఇంటి పట్టాను ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. అతని భార్య పేరున కొత్తూరు మండలం మెట్టూరు బిట్–1 కాలనీలో 227తో అక్రమంగా మరో పట్టా మంజూరు చేయించుకున్నారన్నారు. ఇదే కాలనీలో 366ఏ రిజర్వ్ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేశారన్నారు. గాడిల్ల వెంకటరమ ణకు మెట్టూరు బిట్–1లో ప్రభుత్వం ఇంటి స్థలాన్ని మంజూరు చేసిందని, ఇతని భార్య పేరుతో ఇదే కాలనీలో మరో ఇంటి పట్టాను అక్రమంగా మంజూరు చేయించుకున్నారన్నారు. వీటిపై అధికా రులు స్పందించి విచారణ చేపట్టాలని కోరారు.

**ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి**

సారవకోట: కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ప్రతీ ఇం టిపై జాతీయ జెండాను ఎగర వేయాలని కోరుతూ మండలంలోని అవలింగి జెబీటీ పాఠశాల విద్యా ర్థులు, ఉపాధ్యాయులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేతప ట్టుకుని అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాల్లో నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.